**ఢిల్లీ సీఎం అతిశీ ఆస్తులు ఎంతంటే..**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేశ రాజధానిలో రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం అతిశీ కూడా నామినేషన్లు వేశారు. అతిశీ కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమెకు పోటీగా కాంగ్రెస్ తరఫున అల్కా లాంబా, బీజేపీ నేత రమేశ్ బిధూరి ఎన్నికల బరిలోకి దిగారు.

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**ఈడీ ఎదుట విచారణకు హాజరుకానున్న కేటీఆర్**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు ఈడీ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌కు హైకోర్టులో, ఈరోజు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ క్రమంలో ఆయన రేపు ఈడీ విచారణకు హాజరు కావడం ఆసక్తికరంగా మారింది. ఈ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు.

సూర్యాపేట | గురువారం | 16-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 334 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు
# చుక్కెదురు

### కేటీఆర్‌కు హైకోర్టులో మాత్రమే కాదు..
### సుప్రీంకోర్టులోనూ ఎదురు దెబ్బ

**మరోసారి నోటీసులు ఇవ్వనున్న ఏసీబీ**



హైదరాబాద్,జనవరి15,(నిజం చెపుతాం ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చుక్కెదురు కావడంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. కేటీఆర్‌కు హైకోర్టులో మాత్రమే కాదు... సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలిందని, దీంతో అటు గోడ దెబ్బ, ఇటు చెంపదెబ్బలా ఆయన పరిస్థితి తయారయిందని ఎద్దేవా చేశారు. తనపై లొట్టపీసు కేసు పెట్టారంటూ కేటీఆర్ మాట్లాడారని, దమ్ముంటే ఇప్పుడు ఆ మాటలు మాట్లాడాలని చురక అంటించారు.



2

ఈ-కార్ రేసింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా కేటీఆర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.

## మూడు నౌకలను
# జాతికి అంకితం...

- ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని
- దేశ చరిత్రలో ఇదే ప్రప్రథమమని వెల్లడి..



2

ముంబై,జనవరి15,(నిజం చెపుతాం) భారత దేశ చరిత్రలో మూడు యుద్ధ నౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే ప్రప్రథమమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. బుధవారం మహారాష్ట్రలోని ముంబై డాక్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రెండు యుద్ధ నౌకలు, ఫ్రాన్స్ సహకారంతో అభివృద్ధి చేసిన జలాంతర్గామిని మోదీ ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక విధ్వంసక నౌకలలో ఒకటిగా ఐఎన్ఎస్ సూరత్ నిలవనుందని ఆయన పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు



- ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేసే అవకాశముందని నిఘా వర్గాల సమాచారం
- అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలిస్తున్న ఢిల్లీ పోలీసులు
- దేవుడిపై ఉన్న విశ్వాసమే తనను కాపాడుతుందన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జనవరి15,(నిజం చెపుతాం) ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. పాక్ ఐఎస్ఐ మద్దతుతో ఖలిస్థానీ సానుభూతిపరులు ఆయనపై దాడి చేసేందుకు కుట్ర పన్నారని ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా తెలుస్తోంది.దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తలపై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

## ట్రైబ్యునల్ ఎదుట బలమైన
# వాదనలు వినిపించాలి

### - నీటి పారుదల శాఖపై సీఎం సమీక్ష

- వివిధ ప్రాజెక్టులపై అభ్యంతరాలు చెబుతూ చంద్రబాబు సహా పలువురికి లేఖలు రాయాలి
- పోలవరం వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై అధ్యయనం చేయించినట్లు వెల్లడి




2

హైదరాబాద్,జనవరి15,(నిజం చెపుతాం) రాష్ట్రానికి నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... నీటి కేటాయింపులపై కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలన్నారు.

## తెలంగాణకు నలుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

- ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం
- జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో సిఫార్సు చేసిన కొలీజియం




2

## పాడి కౌశిక్ రెడ్డికి
# నోటీసులు



### విచారణకు హాజరు కావాలన్న మాసాబ్ ట్యాంక్ పోలీసులు

- కరీంనగర్ కోర్టుకు హాజరు కావాల్సి ఉందని పోలీసులకు సమాధానం
- 17న విచారణకు హాజరవుతానన్న పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,జనవరి15,(నిజం చెపుతాం) హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డికి మాసాబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, తాను రేపు కరీంనగర్‌లో కోర్టుకు హాజరు కావాల్సి ఉందని, ఎల్లుండి అంటే ఈ నెల 17న విచారణకు హాజరవుతానని పోలీసులకు సమాధానం ఇచ్చారు.బంజారాహిల్స్ ఇన్స్‌పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి మాసాబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరుశురాంను దర్యాప్తు అధికారిగా నియమించారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద
# ఉద్రిక్తత..

- కొట్టుకున్న మోహన్ బాబు, మనోజ్ బౌన్సర్లు
- యూనివర్సిటీ లోపలకు వెళ్లేందుకు మనోజ్ యత్నం
- అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు



2

హైదరాబాద్,జనవరి15,(నిజం చెపుతాం) ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ప్యామిలీ రచ్చ రోజురోజుకూ ముదురుతోంది. బుధవారం మరోసారి యూనివర్సిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూనివర్సిటీ వద్దకు వెళ్లేందుకు మంచు మనోజ్ యత్నించగా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. తన తాత, నానమ్మ సమాధులను చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్సిటీ లోపలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు.


## కేరళ, తమిళనాడు తీరాలకు
# ఉప్పెన ముప్పు..

- రెండు రాష్ట్రాలకు 'కల్లక్కడల్' ముప్పు పొంచి ఉందని ఐఎన్‌సీవోఐఎస్ హెచ్చరిక
- ఇప్పటికే సముద్రంలో ఉన్న మత్స్యకారులు తీరానికి చేరుకోవాలని సూచన
- మళ్లీ ప్రకటన చేసే వరకు బీచ్‌ల వద్దకు ఎవరూ వెళ్లొద్దని హెచ్చరికలు

2



## సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే కూనంనేని చుక్కెదురు



- అసెంబ్లీ ఎన్నికల్లో కూనంనేని అఫిడవిట్ సరిగ్గా దాఖలు చేయలేదని పిటిషన్
- హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వెంకట్రావు
- క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన వెంకట్రావు

2

## కాంగ్రెస్‌లో దాపరికం లేదు...

**రాహుల్ గాంధీ...**

- రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందన్న జేపీ నడ్డా
- చేదు నిజం బయటపడిందని వ్యాఖ్య
- రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నేత దేశంపై పోరాటం అనడం విడ్డూరమన్న నిర్మలమ్మ

2




న్యూఢిల్లీ,జనవరి15,(నిజం చెపుతాం) ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు... దేశంతోనూ కాంగ్రెస్ పోరాటం చేస్తోందని లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు భగ్గుమన్నారు. ప్రతిపక్షం... దేశంపై కూడా పోరాటం చేస్తోందని రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరమని, ఆయన వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బట్టబయలు అయిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

అమరావతి,జనవరి15,(నిజం చెపుతాం) స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో తాము కల్పించుకోలేమని పేర్కొంది. అయితే, అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని సీఎం చంద్రబాబు తరఫు లాయర్ కు సూచించింది. ఈమేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ బుధవారం తీర్పు వెలువరించింది. వైసీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తాజాగా బుధవారం విచారించింది. ఈ కేసులో చార్జిషీట్ కూడా దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు పిటిషన్ ను పరిశీలించలేమని పేర్కొంది.

- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ పై ఉన్న చంద్రబాబు
- ఆ బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం పిటిషన్
- వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసిన జస్టిస్ బేలా ఎం త్రివేది బెంచ్



## పండుగ వేళ విషాదం...

- ఇద్దరు చిన్నారుల మృతి
- వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలుర మృతి
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఘటనలు

2



# సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు..

**మొదటిపేజీ తరువాయి..**

**- దమ్ముంటే ఇప్పుడు లొట్ట పీసు కేసు అనాలని సవాల్**

**- అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడిన నలుగురే ఇప్పుడు మాట్లాడుతున్నారని విమర్శ**

అలా చేయాలనుకుంటే తమ ప్రభుత్వం వచ్చి 13 నెలలు అవుతోందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో రేవంత్ రెడ్డిని అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేశారని విమర్శించారు.గవర్నర్ అనుమతితో ఏసీబీ, ఆ తర్వాత ఈడీ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే లొట్టపీసు కేసు అని మాట్లాడటం సరికాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడిన నలుగురే ఇప్పుడూ మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడిగడ్డ, ఫోన్ ట్యాపింగ్, గొర్రెలు, చేపల కుంభకోణాలపై దర్యాప్తు జరుగుతోందన్నారు. కోర్టులకు వెళ్లి విచారణ ఆపాలని చూసినా నిజం నిప్పులాంటిదన్నారు. మీరు చేసిన పొరపాటుతో దేవుడు కూడా మీ పక్షాన లేరన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష తప్పదన్నారు.

# ఏపీతో నీటి కేటాయింపులకు సంబంధించి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి..**

గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలుపుతూ ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర జల్ శక్తి శాఖ, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీకీ లేఖలు రాయాలని ఆదేశించారు. ఏ నది పైన అయినా ప్రాజెక్టును నిర్మించాలంటే పొరుగు రాష్ట్రం అనుమతి తీసుకోవాలని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై ఐఐటీ విద్యార్థులతో అధ్యయనం చేయించినట్లు చెప్పారు. అలాగే, తెలంగాణకు సంబంధించి పలు ప్రాజెక్టులకు అనుమతులు సాధించే దిశగా పనులు వేగవంతం చేయాలన్నారు.

# సుప్రీంకోర్టులో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు చుక్కెదురు

**మొదటిపేజీ తరువాయి..**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తనపై పోటీ చేసిన తన ప్రత్యర్థి వెంకట్రావు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. అయితే ఈ పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అఫిడవిట్ సరిగ్గా దాఖలు చేయలేదంటూ వెంకట్రావు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలంటూ హైకోర్టులో సాంబశివరావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సాంబశివరావు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీనిని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, అక్కడా చుక్కెదురైంది.

# మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత..

**మొదటిపేజీ తరువాయి..**

**- తాత, నానమ్మ సమాధులు చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్న**

**- ఆ తర్వాత మనోజ్ దంపతులను అనుమతించిన పోలీసులు**

**- సమాధులకు దండం పెట్టుకుని బయటు వచ్చిన మనోజ్**

ఈ క్రమంలో మోహన్ బాబు బౌన్సర్లతో మనోజ్ బౌన్సర్లు గొడవపడ్డారు. ఇరు వర్గాల బౌన్సర్లు ఒకరినొకరు కొట్టుకున్నారు. రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. తనకు గొడవ చేసే ఉద్దేశం లేదని... అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని మనోజ్ ప్రశ్నించారు. లోపలకు పంపిస్తే సమాధులకు దండం పెట్టుకుని వచ్చేస్తానని చెప్పారు. ఉద్రిక్తతల మధ్యే పోలీసులు మనోజ్ ను, ఆయన భార్య మౌనికను లోపలకు పంపించారు. సమాధులకు దండం పెట్టుకున్న మనోజ్ దంపతులు యూనివర్శిటీ నుంచి బయటకు వచ్చేశారు

# తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

**మొదటిపేజీ తరువాయి..**

ఉభయ తెలుగు రాష్ట్రాలకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు జస్టిస్ వై.రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ తిరుమలదేవి, జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టుకు జస్టిస్ హరిహరినాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు పేర్లను సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సుజోయ్ పాల్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చారు.

# కాంగ్రెస్‌లో దాపరికం లేదు...

ఇక దాపరికం లేదని, కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందన్నారు. ఇది దేశానికి తెలిసిన విషయమే అయినప్పటికీ రాహుల్ గాంధీ ఈ విషయాన్ని చెప్పడం అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీకి, ఆయన చుట్టూ ఉన్న వారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు.దేశం పరువు తీయాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారన్నారు. పదేపదే ఆయన చేస్తున్న పనులు ఇదే విషయాన్ని నిరూపిస్తున్నాయన్నారు. దేశాన్ని ముక్కలు చేసి విభజించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఎంతో చేసిందని, ఇప్పుడు అదే విషయం చెప్పారన్నారు.దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతోన్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రతిపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# కేరళ, తమిళనాడు తీరాలకు ఉప్పెన ముప్పు..

కేరళ, తమిళనాడు తీరాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ రెండు రాష్ట్రాలకు 'కల్లక్కడల్' (సముద్రంలో అకస్మాత్తుగా సంభవించే మార్పు) ముప్పు పొంచి ఉందని, నేటి రాత్రి సముద్రంలో వచ్చే ఉప్పెన కారణంగా బలమైన అలలు ఎగసిపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాత్రి 11.30 గంటల వరకు తీరంలోని వివిధ ప్రాంతాల్లో మీటరు వరకు అలల తాకిడి ఉంటుందని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓసియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఐఎన్‌సీవోఐఎస్) హెచ్చరికలు జారీచేసింది. తీర ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని, చిన్నచిన్న పడవలు, దేశవాళీ పడవలు వేసుకొని సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించింది. ఇప్పటికే సముద్రంలో ఉన్న పడవలను రాత్రి లోగా తీరానికి చేర్చుకోవాలని సూచించింది. మళ్లీ ప్రకటన చేసే వరకు వరకు పర్యాటకులు ఎవరూ బీచ్‌ల వద్దకు రావొద్దని పేర్కొంది.

# పండుగ వేళ విషాదం ...

**- భయంతో ఉరివేసుకుని మృతి చెందిన బాలుడు**

**- గాలిపటం ఎగురవేస్తూ కరెంట్ షాక్‌తో బాలుడి మృతి**

సంక్రాంతి పండుగ వేళ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. చంద్రగిరి పట్టణం బీడీ కాలనీకి చెందిన సమీర్ అనే బాలుడు మరో స్నేహితుడితో కలిసి గాలిపటం (పతంగి) ఎగురవేస్తుండగా, ప్రమాదవశాత్తు బాలుడు కిందపడటంతో గాయపడ్డాడు. దీంతో గాయపడిన ఆ బాలుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో గాయపడిన బాలుడి పక్కనే ఉన్న సమీర్‌ను మేనమామ కోపంతో గదిలో పెట్టి గొళ్లెం వేశాడు. మళ్లీ తిరిగి వచ్చిన తర్వాత కొడతాడన్న భయంతో సమీర్ (12) గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోపక్క మదనపల్లె గ్రామంలో ఓ బాలుడు గాలిపటం ఎగురవేస్తున్న క్రమంలో కరెంటు షాక్ కొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటనలతో పండుగ పూట ఆ బాలుర కుటుంబాల్లో విషాదం నెలకొంది.

# కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ సేవలు మరువలేనివి...



తుర్కపల్లి, జనవరి 15(నిజం చెపుతాం) : కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం నాడు కుమార స్వామి స్మారక స్థూపం వద్ద సీపీఎం గ్రామ కార్యదర్శి మంత్రి నర్సింలు అధ్యక్షతన నిర్వహించిన 33 వ వర్ధంతి సభకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన భూస్వాములు,పెత్తందార్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి పేద ప్రజల కోసం రైతు కూలీలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఈ సందర్భంగా కళాకారులు ఆయనపై పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎరుకల లింగమ్మ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్,ఎరుకల స్వామి గౌడ్,ఎరుకల వెంకటేష్ గౌడ్,నాయకులు,కొక్కొండ లింగయ్య, ఎండీ జహంగీర్, దార్ల దుర్గయ్య,జెరిపోతుల కరుణాకర్, చంద్రయ్య,దేవరుప్పల మల్లేశం,గొప్ప సిద్దా రెడ్డి, మోహన్ రెడ్డి,బంగారు రెడ్డి, కొండల్ రెడ్డి, బోల్ల మహేందర్ రెడ్డి,శరత్ రెడ్డి, ధ్యానబోయిన బొంద య్య,వెంకటేష్,కొండం బాలరాజు, భాస్కర్,పాల నరేష్ ,నర్సింలు,వెంకటేష్,దొనకొండ రాజు, గిద్దె అఖిల్, తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్‌కు సన్మానం..



రాజపేట,జనవరి15(నిజంచెపుతాం) రాజపేట మండలం చల్లూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్ ను రాజపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ పొట్టి మర్రి చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికి. శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎర్రగోకుల జస్వంత్, నాయకులు పల్లె సంతోష్,బెడిద వీరేశం,బొంగోని ఉప్పలయ్య, అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నరసయ్య, వీరితోపాటు యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కొడే మహేందర్, గవ్వల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,జనవరి15(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోటమర్తి బాలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారిగౌడ్, నరేష్ గౌడ్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌటే నర్సింగరావు, మల్లేష్, వెంకటేష్,లక్ష్మినారాయణ, చెరుకు నర్సింలు, గౌటే అచ్చులు, సతీష్, భాస్కర్, గోధులమల కుమార్,సట్టు నాని, చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్, చింటూ, భాను, జూపల్లి సాయి, కాకల్ల రాజు,నాని, కానుగంటి మధు,దిడ్డి అవినాష్,రాగిరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య,బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్



రాజపేట,జనవరి 15(నిజంచెపుతాం) రాజపేట మండలం చల్లూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను బుధవారం ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ ఆవిష్కరించారు.అంతకుముందు విప్ బీర్ల ఐలయ్యకు, క్యామ మల్లేష్ కు చల్లూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలుఅంత ఐక్యంగా ఉండి,మిగతా కులాలను కలుపుకొని రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య,బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నరసింహులు,కురుమ సంఘం మండల అధ్యక్షులు వస్పరి సుధాకర్, కొడే మహేందర్, కురుమ సంఘం నాయకులు చేట్కూరి కుమార్, దిడ్డిగా రమేష్, బింగి కరుణాకర్,మీస బాల మల్లయ్య, చల్లూరు తాజా మాజీ సర్పంచ్ వంచ వీర రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి పాదపూజతో వినూత్నంగా పుట్టినరోజు వేడుకలు

**%-% మిర్యాలగూడలో ప్రత్యేక ఆకర్షణ**



మిర్యాలగూడ జనవరి 15 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ సమీపంలోని కేశవ్ నగర్ లో నివాసం ఉండే ఆర్ఎంపి వైద్యుడు చిన్నం రమేష్, ఆయన సతీమణి సమత దంపతులు తమ తల్లి చిన్నం తులసమ్మ పుట్టినరోజు వేడుకలను ప్రతిఏటా సంక్రాంతి సందర్భంగా వినూత్నంగా నిర్వహిస్తున్నారు. 75 ఏళ్ల వయసులో ఉన్న తల్లికి కుటుంబ సభ్యులు పాదాలు కడిగి పూలతో పూజ చేస్తూ, నేటి తరానికి తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేస్తున్నారు.ఈ వేడుకలో చిన్నం రమేష్ సోదరీమణులు వాణి, భవాని, జ్యోతి కుటుంబాలతో కలిసి అందరూ తల్లిని పూజించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నం రమేష్ మాట్లాడుతూ, "తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేసే నేటి యువతకు మంచి సందేశం ఇవ్వడమే మా ఉద్దేశం. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం పిల్లలు వారిని వృద్ధాప్యంలో చూసుకోవడం ద్వారా మాత్రమే తీర్చగలరు" అని తెలిపారు.ఈ వేడుకను కేశవ్ నగర్ వాసులు ఆసక్తిగా తిలకించి చిన్నం రమేష్ కుటుంబానికి ప్రశంసలు తెలిపారు.

# స్నేహితుల సహాయ హస్తం



**- 1.25 లక్షల ఎల్ఐసి బాండ్ అందజేత**

మిర్యాలగూడ జనవరి 15 (నిజం చెపుతా%శీ% న్యూస్)మిర్యాలగూడ: పట్టణానికి చెందిన నాగులపాటి నరసింహారావు ఇటీవల అకాల మరణం చెందడంతో అతని కుటుంబాన్ని పరామర్శించేందుకు మిర్యాలగూడ హై స్కూల్ 1999–2000 బ్యాచ్ పదో తరగతి ఫ్రెండ్స్ అందరూ కలిసి ఆదరణచేశారు. ఈ సందర్భంగా నరసింహారావు కుటుంబానికి ఆర్థికంగా కొంత భరోసా కల్పించేందుకు 1,25,000/- రూపాయల ఎల్ఐసి బాండ్, అలాగే నిత్యవసర సరుకులను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లోకేష్, ప్రకాశ్, నాగేందర్, సంతోష్, విజయ్, ప్రవీణ్, పరమేష్, శ్రీనివాస్ తదితర మిత్రులు పాల్గొన్నారు. స్నేహబంధం కేవలం మంచి సమయంలోనే కాక, కష్టకాలంలో కూడా చూపాల్సిన బాధ్యతకు ఈ కార్యక్రమం ఉదాహరణగా నిలిచింది.

# సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం మాతృ వియోగం

మునుగోడు జనవరి 14 (నిజం న్యూస్): నల్లగొండ సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లి కంటి సత్యం మాతృమూర్తి నెల్లి కంటి పార్వతమ్మ పార్థివ దేహానికి పుల మల వేసి నివాళులు అర్పిస్తున్న సీపీఐ కొత్తగూడెం ఎంఎల్ఏ రాష్ట్ర కార్యదర్శి కునం నేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి , నల్లగొండ మాజీ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి

# రూపురేఖలు మార్చే విధంగా.. మన ఊరు మన ఎమ్మెల్యే

## - మిర్యాలగూడలో బత్తుల లక్ష్మారెడ్డి గడపగడపకు పథకాలు

వేములపల్లి జనవరి 15 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి పల్లె రూపురేఖలను మార్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆమనగల్ గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన 'మన ఊరు మన ఎమ్మెల్యే' పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, ప్రతి కార్యకర్తను కంటినిండుగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పల్లెల అభివృద్ధి దిశగా సంక్షేమ పథకాలు మరింత వేగంగా అమలు చేస్తామన్నారు.అనంతరం ఆమనగల్, లక్ష్మీదేవిగూడెం గ్రామాలకు సంబంధించిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. సంక్రాంతి తర్వాత అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను





మంజూరు చేస్తామని, ప్రతి ఎకరానికి ?12,000 సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, పుట్టల కురుపయ్య, సీఐ వీరబాబు, ఎస్సై వెంకటేశ్వర్లు, ఆస్ఐ స్పందన రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వల్లంపట్ల ప్రవీణ్, పిల్లల సందీప్, దొంతి వెంకట్ రెడ్డి, వల్లంపట్ల అబ్రహం, కోలా సైదులు, పెరుమాండ్ల నగేష్, పెరుమాండ్ల కవిరాజు, జోజి, నార్ల అజయ్, కోల పెద్ద సైదులు, చింతకాయల వీరేందర్, వల్లంపట్ల వెంకన్న, వల్లంపట్ల జాను, కొడిదేల శంకర్, కొల్లి దిలీప్, సలికొలిమిలా బిక్షమాచారి, వాకిటి బిక్షం, ఎల్లయ్య, లొడంగి సైదులు, భయ్యా సైదులు, ముండ్ల గంగయ్య, పేర్ల శంకర్, వంగాల వెంకన్న, గౌరోజు అశోక్ తదితరులు




పాల్గొన్నారు.కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు కోలాట ప్రదర్శనలతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



రాజపేట,జనవరి15(నిజంచెపుతాం) రాజాపేట మండలం రఘునథపురం గ్రామంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని. సభ్యుల ఆమోదంతో నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా బందెలా యాదగిరి,ఉపాధ్యక్షుడుగా గుజ్జుక బాలరాజు,ప్రధాన కార్యదర్శితుంగ సతీష్,కోశాధికారి బందెలా బాలరాజు, కార్యదర్శులుగా తుంగ రవీందర్,పులి నవీన్,కుడుదుల రాజు,కార్యవర్గ సభ్యులుగా కొకట్ల భూపాల్,భజరంగ్,బందేలా మోహన్, తుంగ రాములు,నగేష్ ,గొర్ల రాములు, నరేష్,కుడుదుల కర్ణకర్,తుంగ వంశి,అక్షయ్,వేణు,స్వామి,కర్ణకార్,చెవుల పాండు తదితరులను ఎన్నుకున్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం మాతృ వియోగం



మునుగోడు జనవరి 14 (నిజం న్యూస్): నల్లగొండ సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లి కంటి సత్యం మాతృమూర్తి నెల్లి కంటి పార్వతమ్మ పార్థివ దేహానికి పుల మల వేసి నివాళులు అర్పిస్తున్న సీపీఐ కొత్తగూడెం ఎంఎల్ఏ రాష్ట్ర కార్యదర్శి కునం నేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి , నల్లగొండ మాజీ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహ రెడ్డి , గన్న చంద్ర శేఖర్ , సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీర రెడ్డి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జయిని రత్నాకర్ రావ్, మాజీ ఎంఎల్ఏ ఉజ్జయిని యాదగిరి రావ్, భువనగిరి జిల్లా కార్యదర్శి గోధ గా శ్రీరాములు , సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, సహాయ కార్యదర్శులు పల్ల దేవేందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ధ శ్రీనివాస్ ,యాదద్రి జిల్లా సహాయ కార్యదర్శులు బాలగొని సత్యనారాయణ , దామోదర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ , కార్యవర్గ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు...

# కాలుష్య కారక పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

## - సీఎం వో కార్యాలయం, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రిన్సిపల్ సెక్రెటరీలకు రైతుల ఫిర్యాదు

చౌటుప్పల్,జనవరి 15(నిజం చెపుతాం): చౌటుప్పల్ డివిజన్ లో కాలుష్య కారక పరిశ్రమల పై,ఆ పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని రసాయన వ్యర్థాలు మూసి జలాలలో,పరిసర ప్రాంతాలలో పారబోయకుండా నివారించాలని కోరుతూ రైతు గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత రైతులు బుధవారం సీఎంవో కార్యాలయం, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఫిర్యాదు చేశారు.శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమ వద్ద గత నెల 10వ తేదీ 23వ తేదీలలో శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలను కంటిన్యూ చేయకుండా మధ్యలో 12 రోజులు సమయం ఇవ్వడం వల్ల పరిశ్రమ వారు చేసే కాలుష్యాన్ని గుర్తించకుండా ఉండుటకు పరిశ్రమకు సంబంధించిన రసాయన వ్యర్థాలు అన్నిటిని వాహనాల ద్వారా పరిశ్రమ నుండి బయటికి తరలించినారని,పరిశ్రమ యొక్క గేట్ రిజిస్టర్ ను,సీసీ టీవీ ఫుటేజ్ ను స్వాధీనం చేసుకోని తనిఖీ చేయాలని ఫిర్యాదుదారులు కోరినప్పటికీ,పరిశ్రమ వారు చేసే కాలుష్యానికి ఆధారాలు లేకుండా ఉండటం కొరకు,పరిశ్రమ యాజమాన్యంతో అవగాహన కుదుర్చుకున్న అధికారులు ఈరోజు వరకు ఆధారాలు సేకరించలేదు. అంతమ్మగూడెం గ్రామ పరిసరాలలో ఉన్న హజేలో లాబరేటరీ, బృందావన్ లాబరేటరీ,కెమిక్ లాబరేటరీ,శ్రీ జయ లాబరేటరీ తదితర పరిశ్రమలు విపరీతంగా కాలుష్యానికి పాల్పడుతున్నారని, రెండు మాసాల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఈ రోజు వరకు పరిశ్రమలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.బోరు బావులలోని నీటిలో ఎలక్ట్రికల్ కండక్టివిటీ 43వేలు,టీడీఎస్ 27 వేల పైగా పెరిగినప్పటికీ అధికారులు కాలుష్యాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవడం లేదు.కేవలం 6 నెలల కాలంలోనే రెండు పరిశ్రమల నుండి 100 కు పైగా ట్యాంకర్ల ద్వారా తరలించి వ్యర్థ రసాయనాలను మూసి పరివాహ ప్రాంతంలో వదిలేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.పిసిబి అధికారులు నిబంధనలు మేరకు రాష్ట్రంలో గల పరిశ్రమల లో ప్రతి సంవత్సరం సుమారు 60 వేలకు పైగా నమూనాలు సేకరించ వలసి ఉన్నప్పటికీ 10 శాతం కూడా సేకరించడం లేదు. తనిఖీకి వచ్చిన అధికారులకు ఒక పరిశ్రమ తనిఖీ చేయుటకు కనీసం నాలుగు నుండి 8 గంటల సమయం పడుతుంది,కానీ ఒకే అధికారి కేవలం ఒకే రోజులో నాలుగు ఐదు పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి వారి ఇష్ట రాజ్యాంగ నివేదికలు రాస్తున్నారు.రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నా అన్నింటిలో తనిఖీలు నిర్వహించుటకు కావలసిన సిబ్బంది పిసిబి కార్యాలయం నందు అందుబాటులో లేనప్పటికీ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన,పీసీబీ కార్యాలయము కేవలం




పరిశ్రమలకు అనుమతులు జారీ చేయడానికి మాత్రమే పరిమితమైంది. పరిశ్రమలలో సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ చేయాల్సిన అధికారులు యాజమాన్యం వారికి ముందస్తు సమాచారం ఇస్తూ నామమాత్రపు తనిఖీలు చేసి ఈ రోజు వరకు ఏ పరిశ్రమపై చర్యలు తీసుకోలేదు.పిసిబి అధికారులు తనిఖీలు సక్రమంగా నిర్వహించి, పారదర్శకంగా నివేదికలు రూపొందించి, పరిశ్రమలు చేయు కాలుష్యాన్ని అరికట్టినచో ఆరోగ్యం కొరకు ప్రజలు,ప్రభుత్వం చేసే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది.గ్రామ సమీపంలో వాయు కాలుష్యాన్ని గుర్తించుటకు కాక్మ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా శాఖల కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేశారు.

# మేఘన్న అభయహస్తం అందజేత..



రేవల్లి మండల రిపోర్టర్ 15 (నిజం చెపుతాం) రేవల్లి మండలం గ్రామం, వాడాల భాస్కర్ తండ్రి వాడల రాజయ్య 30 సంవత్సరాలు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని వాడల పర్వతాలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డికి విషయం చెప్పగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన వాడల భాస్కర్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకురి పెద్ద రాములు, కట్టేకల వెంకటస్వామి, అంకురి చిన్న రాములు, చాకలి వెంకటస్వామి, చాకలి శ్రీనివాసులు, వాడల రాములు, వాడల దేవయ్య, మ్యాదరామోని బాలయ్య, మ్యాదరామోని శివయ్య, వాడల చంద్రయ్య, చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం...

## -కాలి బూడిదైనా ఇంట్లో సామాగ్రి,డబ్బులు
## -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజపేట,జనవరి15 (నిజంచెపుతాం) ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన ఘటన రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలోబుధవారం జరిగింది. బాధితులు తెలిపారు వివరాల ప్రకారం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నవీన్ కూలి పనులు చేసుకుంటూజీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఒక్కసారి మంటలు చేలరేగాయి ఇది గమనించిన కుటుంబ సభ్యులు భయంతో బయటకి పరుగులు తీశారు. ఈ ఘటనలో అప్పుగా తెచ్చిన రూ.1 లక్ష తో పాటు ఇంట్లో సామాగ్రి అంతా పూర్తిగా మంటల్లో కాలిపోయాయి బాధితులు వాపోయారు.అంతా కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘటనా స్థలానికి చేరుకొని



ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, తక్షణ సాయంగా బీర్ల ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్



రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, నాయకులు ఇంజ నరేష్,బల్ల యాదేశ్,బల్ల మహేష్,నమిల కేదారి గౌడ్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు ఇంజ మహేష్,కాకల్లా శ్రీకాంత్, సుధాకర్తదితరులు పాల్గొన్నారు

# జనవరి 20 లోపు క్షేత్రస్థాయి సర్వే పూర్తి కావాలి..

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 15 (నిజం చెపుతాం)మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పై దిశా నిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిందించి అర్హత లేని వాటిని తొలగించే విధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు. రైతు భరోసా పై సర్వే చేసేందుకు మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయాధికారి ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారన్నారు.ప్రతి గ్రామానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తీర్ణాధికారి ఒక జట్టుగా వ్యవహరించి రెవెన్యూ గ్రామం ఆధారంగా జట్టు సభ్యులు అన్ని సర్వే నెంబర్లను సందర్శించి, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని సూచించారు. ఇళ్ళు, రోడ్లు, పరిశ్రమలు నిర్మించుకున్న స్థలాలను వ్యవసాయ యోగ్యం లేని స్థలాలుగా గుర్తించాలని సూచించారు.లే అవుట్లు, భూసేకరణ చేసిన భూములను గుర్తించి వ్యవసాయ యోగ్యత లేని భూమిగ గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే సందర్భంగా పంచాయతీ సెక్రటరీ, రూపొందించిన జాబితాను జనవరి 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభలో పెట్టీ తీర్మానం చేయాల్సి ఉంటుంది.ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో గుర్తించిన 36206 కుటుంబాలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా, వాస్తవంగా అర్హత కలిగిన పేద కుటుంబాలను మాత్రమే గుర్తించి జాబితా రూపొందించాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో తుది జాబితాలో చోటు లభించిన 6647 కుటుంబాలను సందర్శించి వాస్తవికంగా అర్హత ఉన్నదా లేదా అనేది గుర్తించి అర్హత కలిగిన వారి జాబితా రూపొందించాల్సి ఉంటుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది నిబంధనలకు అనుగుణంగా చాలా పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.సర్వే పూర్తి అయిన అనంతరం జనవరి 21 నుండి 24 వరకు సర్వేలో రూపొందించిన జాబితాను గ్రామ సభలో పెట్టీ ఆమోద తీర్మానం అందంతరం ఆన్లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, పి.డి గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.పి.ఒ సురేష్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు, ఏ. ఈ. ఒ లు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ సెక్రటరీలు, సర్వే జట్టు సభ్యులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రెవెన్యూ సిబ్బంది



భూమి లేని కూలీలు ఎవరైతే 2023-24 సంవత్సరంలో కనీసం 25 రోజులు పనిచేసి ఉన్నారో అలాంటి వారిని గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### - వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 15 (నిజం చెపుతాం)భోగి వంటల భోగభాగ్యాలతో ముంగిట రంగురంగుల ముత్యాల ముగ్గులతో గంగిరెద్దుల విన్యాసాలతో ఎంతో ఆనందంగా జరుపుకునే సంక్రాంతి పండగ సందర్భంగా వనపర్తి లోని తిరుమల హిల్స్లో గల ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చిన గంగిరెద్దుకు ధాన్యాన్ని తినిపిస్తున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.



## ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

స్టేట్ బ్యూరో, జనవరి 15, (నిజం న్యూస్).ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలనీ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మాచారి, లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు,




మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు,అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు,ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై వేణు గోపాలస్వామి గ్రామోత్సవం



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 15 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కొలువైవున్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రారంభ రోజు నుండి విశేష పూజలు నిర్వహిస్తూ ప్రతిరోజు తెల్లవారుజామున ఆలయఅర్చకులు, భక్తులు హరినామస్మరణతో కాలువ వద్దకు వెళ్లి తీర్థం బిందె తీసుకొస్తారు నెలరోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు విష్ణుసహస్రనామాలు ఆలపిస్తూ, ఒకరోజు అష్టోత్తర విష్ణుసహస్రనామాలు ఆలపించారు, స్వామివారికి లక్ష పత్రి పూజ, హోమంనిర్వహించారు కనుమ పండుగ రోజు వేణుగోపాలస్వామి మంగళవాయిద్యాలు,కోలాటనృత్యాలు,హరినామస్వర్ణాలమధ్య గరుడ వాహనంపై భక్తుల దర్శనార్థం గ్రామోత్సవం జరిపారు ఈ కార్యక్రమాలన్నిటిలోను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## ప్రముఖ జర్నలిస్ట్ గోసాల ప్రసాద్ మృతి...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): ప్రముఖ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు గోసాల ప్రసాద్ బుధవారం తెల్లవారుజామున కాకినాడలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ఇంటి నుండి బయటకు వస్తుండగా ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన పూర్తి పేరు గోసాల వెంకట సోమేశ్వర దైవ ప్రసాద్. 1961 ఆగస్ట్ 25వ తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా నేదునూరు గ్రామంలో జన్మించిన ప్రసాద్ ఆయన తండ్రి ఉద్యోగరీత్యా కాకినాడ, విజయనగరంలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1984లో విజయనగరంలో 'ఆంధ్రప్రభ' కరెస్పాండెంట్ గా జర్నలిజంలో ప్రవేశించిన ప్రసాద్ విశాఖపట్నంలో బ్యూరో ఛీఫ్ గా, హైదరాబాద్ లో బిజినెస్ డెస్క్ ఇంచార్జిగా ఆంధ్రప్రభకు సేవలందించారు. 2003-2005 మధ్యలో అమలాపురంలో 'గోదావరి' దినపత్రిక సలహాదారుగా వ్యవహరించారు. 2005 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ అధికార మాసపత్రిక 'ఆంధ్రప్రదేశ్'కు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గా సేవలందించారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో వైద్య, ఆరోగ్య శాఖ మాసపత్రిక 'ఆరోగ్యమస్తు' ఎడిటర్ గా పని చేశారు. 2019-24 మధ్యలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, జగన్మోహనరెడ్డి అరాచక పాలనపై వివిధ టీవీ చానళ్ళలో బలంగా గళం విప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారిక మాసపత్రిక 'ఆరాధన' ఎడిటర్ గా ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. జర్నలిస్టుగా పని చేస్తూనే ప్రముఖ రాజకీయ నాయకులకు సలహాదారుగా ప్రసాద్ సేవలందించే వారు. రాజకీయ ప్రముఖులు పూసపాటి ఆనంద గజపతి రాజు, అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావు, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులకు ప్రసాద్ అత్యంత సన్నిహితులు. ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ సంతాపం ప్రకటించారు. జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా ప్రసాద్ సేవలను వారు కొనియాడారు.

### ప్రసాద్ మృతి పట్ల 'గోదావరి' టీం సంతాపం..

ప్రముఖ జర్నలిస్ట్ గోసాల ప్రసాద్ మృతి పట్ల టీడీపీ మీడియా కోఆర్డినేటర్, గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ళ సతీష్ బాబు సంతాపం వ్యక్తం చేశారు. అమలాపురంలోని గోదావరి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ప్రసాద్ సేవలను కొనియాడి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. గోదావరి దినపత్రిక స్థాపనకు ప్రసాద్ అందించిన సహకారం, పత్రిక పురోగతికి సలహాదారుగా ఆయన అందించిన ప్రోత్సాహన్ని గోదావరి టీం గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రసాద్ మృతిపట్ల, పలువురు మీడియా మిత్రులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి ఉత్సవ్ 2కే25 మెగా సంబరాలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్... జనవరి 15..,నిజం చెపుతాం న్యూస్...రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో స్థానిక విఎస్ఎం కాలేజీ నందు "సుభాష్ నగర్" పేరుతో 3 రోజులు పాటు ఏర్పాటుచేసిన సంక్రాంతి మెగా సంబరాలు ఘనంగా ముగిసాయి. సంబరాల్లో మూడవరోజు వేలాదిగా జనం తరలి రావడంతో సుభాష్ నగర్ సందడి సందడిగా మారింది. ముఖ్యంగా జబర్దస్త్ టీమ్ రైజింగ్ రాజు, రాంప్రసాద్, దొరబాబు, అప్పారావు ( మహిళా పాత్రధారి ) స్కిట్స్, ఢీ టీం నృత్య కళాకారులు జాను, బృందం చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే జబర్దస్త్ టీం విసిరిన పంచ్ డైలాగులతో సుభాష్ నగర్ కేరింతలతో ఆధ్యాంతం నవ్వులు విరిసాయి. ప్రముఖ వ్యాఖ్యాత గణేష్ టీం ఆధ్వర్యంలో మెగా సంబరాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.రామచంద్రపురం నియోజవర్గం ప్రజల వినోదం, ఆనందం కోసం మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మంత్రి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యంపై రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.అనంతరం మెగా హౌసీ, ఇతర పోటీల్లో విజేతలైన వారికి విలువైన సోఫా సెట్లు, బహుమతులు మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.మొత్తం మీద మంత్రి సుభాష్ ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు గొప్ప ఆనందాన్ని అనుభూతిని మిగిల్చి సంక్రాంతి సందడిని పంచాయి అనుటలో అతిశయోక్తి లేదు.

## సైనికుల త్యాగాలు మరువలేనివి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 15 :-..మన దేశ ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనిక శక్తుల త్యాగాలు నిరుప మానమని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో త్రివిధ సైనిక దళాల దినోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం దేశ క్షేమం కోసం ఆలోచిస్తూ, శత్రువుతో పోరాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు దూసుకుపోగల సత్తామనుకుందని అన్నారు.మాజీ సైనికోద్యోగి ఎస్. శ్రీ నగేష్ మాట్లాడుతూ పాకిస్తాన్, చైనా దురాక్రమాలను అరికట్టిన మన సైనికులు తుఫాన్ సహాయక పనులలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు. అనంతరం శ్రీ నగేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## చీడిగలో కోలాహలంగా డివైఎఫ్ఐ సంక్రాంతి ఆటలు రోమాన్టిక్ లైఫ్ సినీ గీతాలు ఆడియో విడుదల

### - గేయ, నృత్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయం...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) జనవరి 15: -కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు సందడి నెలకొనీ కొలహాలుగా జరిగాయి. సంక్రాంతి మూడు రోజులు బాలబాలికులకు, యువకులకు, మహిళలకు ముగ్గులు పోటీలతో పాటు అనేక ఆటలు, పాటలు, నృత్యాలు తదితర అంశాల్లో పోటీలు జరిగాయి. వీటిలో పాల్గొన్న వారందరికీ బహుమతులతో పాటు గెలిచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వాటర్ ట్యాంక్ సెంటర్లో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా వర్తమాన సినీ నటుడు వి. సాగర్, డాన్స్ మాస్టర్ వి. రాజు, ఆర్ట్ డైరెక్టర్ పి. రవి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా సాగర్ హీరోగా నటించిన రోమాన్టిక్ లైఫ్ సినిమాలోని రెండు గేయాలు విడుదల చేశారు. డివైఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి పెద్దింశెట్టి రామకృష్ణ ప్రసంగిస్తూ కొంత మంది వారి స్వార్థం కోసం యువతను పెడదారి పట్టిస్తూ స్కూటర్, సెల్ ఫోన్లు, గంజాయి ఎరగా వేసి గ్రామాల భవిష్యత్ తరాలను నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. వాటి నుండి తమ బిడ్డలను రక్షించుకోవాలని తల్లి దండ్రులకు సూచించారు. సోషల్ మీడియాలో ఆర్ఎస్ఎస్ తన విచ్చిన్నకర మతతత్వ భావజాలాన్నీ గుమ్మరిస్తూ ప్రజల్ని చెడగొడుతూ దేశ ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ వికృత పైచాచికాన్ని పొందుతుందని విమర్శించారు. గాంధీ, నెహ్రు లాంటి స్వాతంత్ర సమరయోధులను



హేళన చేస్తున్న తప్పుడు కథనాలు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి నాయకులు, జుత్తుగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గేయ, నృత్య శిక్షణా కేంద్రాలకు బాలలను పంపి మంచి పౌరులుగా అభివృద్ధి కావడానికి సిద్ధం కావాలని కోరారు. జన విజ్ఞాన వేదిక నాయకులు యు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ మూడత్వాన్నీ విడనాడి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే కార్యాచరణలో సహకరించాలని కోరారు. మురళి, చింతాకుల రాజు ప్రసంగించారు. మూడు రోజుల కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి లోవరాజు కోఆర్డినేట్ చేశారు. కళాకారుల సంఘం నాయకులు అనపర్తి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ గ్రామ కమిటి నాయకులు ప్రవీణ్, సాయి నిఖిల్, సాయి వెంకట్,డి. శ్రీనివాస్, వినయ్, విజయ్, సతీష్, పార్థు, కోటేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున యువతీ యువకులు, మహిళలు సభకు హాజరయ్యారు.

## కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ సాధిస్తాం...

### - కోనసీమ అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తాం
### - సంక్రాంతి సంబరాలు ముగింపు సభలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్..జనవరి 15..నిజం చెపుతాం న్యూస్..అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల చిరకాల వాంఛ కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ను సమన్వయంతో సాధించి తీరుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు వెల్లడించారు. రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి ఉత్సవ్ 2కె 25 సంబరాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఇరువురు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవ్-2కె 25 మెగా సంబరాల్లో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని సంబరాలు చేసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో త్వరలో కోనసీమలో రైలు కూత వినిపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గడచిన ఆరు మాసాల్లో సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, రానున్న సంవత్సరన్నర కాలంలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కృషి జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ బాలయోగి ఆశయాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతామని అన్నారు. త్వరలో కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ సాధన, అలాగే కోటిపల్లి - అయినవిల్లి రోడ్ కం బ్రిడ్జి ను తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్రంతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ తనదైన శైలిలో పనిచేస్తూ అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తున్నారు అన్నారు. మంత్రి సుభాష్ ఎవరికి ఏ కష్టం వచ్చినా తక్షణం ఆదుకుంటూ.. చేసే సేవా కార్యక్రమాలు రామచంద్రపురం నియోజవర్గంలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. మంత్రి సుభాష్ సహకారం, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, టీడీపీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం ,జనసేన నియోజకవర్గ



ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సంప్రదాయాలను కొనసాగించాలి




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 15 :- ..సమాజంలో మన సంస్కృతి సంప్రదాయాలు ఒక భాగమైనందున వాటిని కొనసాగించాలనే తపనతో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ జనరల్ మేనేజర్ ఐ. ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బాలబాలికలకు క్రీడా పోటీలు జరిగాయి. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మన పండుగలు అని అన్నారు .కుటుంబ సభ్యులందరూ ఆనందించడమే పండుగల పరమార్థమని సుబ్బారావు తెలిపారు. అనంతరం బాల బాలికలకు పరుగు పందెం, స్లో సైకలింగ్ ,ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. శ్రీ నగేష్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ...నిజం చెపుతాం దినపత్రిక ముందంజ







### - తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 15 నిజం చెపుతాంప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిజం చెపుతాం దిన పత్రిక ముందంజలో ఉందని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో, వెంపటి, గొట్టిపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిజం చెపుతాం ముందంజలో ఉండడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కటకం సూరయ్య, కటకం వెంకటేశ్వర్లు, కటకం ఉప్పలయ్య ముత్యాల వెంకన్న, వీరబోయిన రాముల యాదవ్, బత్తుల జలంధర్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, దాయం ఝాన్సీ రెడ్డి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకల వెంకన్న, అంజయ్య, పరశురాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య, భాష బోయిన వెంకన్న, మల్లేష్ నేత, తునికి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు భాస్కరరామారావు జయంతి సందర్బంగా విగ్రహానికి ఘన నివాళులు



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, పెద్దాడ గ్రామంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ శ్రీ బొడ్డు భాస్కరరామారావు 75 వ జయంతి సందర్భంగా బొడ్డు అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేకును కత్తిరించి ఒకరికి ఒకరు తినిపించుకొని దివంగత నాయకులు బొడ్డు భాస్కర రామారావు మీద ఉన్న అభిమానం చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టా గంగాధర చౌదరి, సానా శ్రీనివాసరావు, సింగినీడి నాగ తిరుపతిరావు(దత్తుడు), జనసేన నేత నాగు, జుత్తుక కృష్ణా, బొడ్డు అభిమానులు, పెదపూడి మండల ఎన్డియే నాయకులు, పెద్దాడ గ్రామ ఎన్డియే నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి,శుభ మంగళవారం సందర్బంగా చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు

నిజం చెపుతాం రూరల్ న్యూస్ జనవరి 15 తదుపరి మేళ తాళాలు తో స్వామి వారి ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, . ప్రత్యేక అలంకరణ తో శ్రీ హనుమాన్ చాలీసాపారాయణము 41 మార్లు , చిలుకూరు గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ భజన మండలి సభ్యులు ఆధ్వర్యంలో చక్కటి సంకీర్తన లతో ఆలపిస్తూ భక్తులు కు భక్తి శ్రద్ధలతో ఉండేటట్లు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మధ్యాహ్నం భక్తులకు ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం దాతలు సహాయ సహకారాలు తో ఏర్పాటు చేశారు.అన్నదాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొడారు. శ్రీనివాసరావు, ప్రసన్న లక్ష్మీ దంపతులు, ఎల్లయ్య గారి శ్రీను కుటుంబ సభ్యులు, మరియు ముక్కా.లక్ష్మి, గారు,



తాళ్లూరి.వీరయ్య, విజయశ్రీ దంపతులు, ఎడవల్లి.శ్రీనివాసరావు ధనలక్ష్మి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు కూడా ఉడతాభక్తిగా ఈ అన్నదానం ప్రసాదం కొరకు కానుకలు సమర్పించారు.తదనంతరం అన్నదాతలను ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య, మరియు ఆలయం కమిటీ సభ్యులు కలిసి ప్రత్యేక శాలువా తో, స్వామి వారి ఆశీస్సులు అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కొడారు.వెంకటేశ్వర్లు, సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి వీరభద్రం, శ్రీనివాసరావు, లక్ష్మీ,, రోజా భవాని, మంగమ్మ, సుజాత, పద్మ, తదితరులు భక్తులు కు చక్కటి అన్నప్రసాదాన్ని తయారు చేసి అందజేశారు.చిలుకూరు గ్రామంలో ఉన్న పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అందరికీ సకల శుభాలు కలగాలని, అన్నింటా విజయోస్తు లభించాలని ఆశీర్వదిస్తూ. మీ శ్రేయోభిలాషి అర్చకులు చించాపట్నం.రజనీ కాంత్ ఆచార్య.

## శ్రీ అయ్యప్పస్వామి వారి మకరజ్యోతి దర్శనం



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి,జనవరి:15 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన అయ్యప్ప స్వామి ఆలయం వద్ద జ్యోతి దర్శనం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం స్వామి వారిని మకర సంక్రాంతి సందర్భంగా గ్రామ పురవీధుల్లో మేళతాలలు తో బజాభజింత్రీలు ఉరేగించడం జరిగింది.ఈ సంవత్సరం శ్రీ అయ్యప్పస్వామి వారి ఊరేగింపు తో పాటు శబరిమలై లో చేసే జ్యోతి దర్శనం కూడా ఏర్పాటు చేయాలి అనే ఉదేశ్యంతో ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా గ్రామంలో గల సంతోషిమాత అయ్యప్ప స్వామి గుడి వద్ద నుండి స్వామివారు ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం 7.45 నిమిషాలకు తొలిసారిగా స్వామి వారి ఆలయంపై జ్యోతి దర్శనం జరిగింది. ఈ జ్యోతి ప్రజ్వలన అయ్యప్పస్వామి కి భక్తుడైన ఎస్. ఆర్.కే.ఫౌండేషన్ అధినేత కొవ్వూరి సతీష్ రెడ్డి శ్రీమతి శ్రీదేవి దంపతులు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేరళలో మరియుఅరుణాచలంలో కనిపించే ఈ జ్యోతి దర్శనం మన గ్రామంలో జరగడం అది తమ కనురాల తిలకించడం తమ అదృష్టమని భక్తులు తెలియజేశారు...

## 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు

హుజూర్ నగర్ జనవరి 15 నిజం చెపుతాం న్యూస్ సీతారాం నగర్ 25 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ లచే ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున దాదాపు 100 మందికి పైగా మహిళలు ముందుకు వచ్చి ముగ్గుల పోటీలో పాల్గొన్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ, పల్లెల్లో కనపడే పండగ వాతావరణం ముగ్గులలో ప్రతిబింబించే విధంగా తీర్చిదిద్దారు అని,రక రకాల రంగుల తో సీతారాం నగర్ నిండిపోయిందనీ,పోటీ లు నిర్వహించిన సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ లను కమిటీ సభ్యులనూ అభినందించి ,ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.సంక్రాంతి ముగ్గుల పోటీల జడ్జ్ మెంట్ ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ కోతి సంపత్ శరణీరెడ్డి, 18 వ



వార్డు కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు వ్యవహరించారు ఆహ్వానితుల చేతులమీదుగా గెలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది . బహుమతులు పొందిన వారిలో మొదటి బహుమతి – పల్లె శిల్ప (బీరువా), రెండవ బహుమతి – పండగ అనూష (డ్రెస్సింగ్ టేబుల్),మూడవ బహుమతి– నలమద కృష్ణవేణి (గ్రైండర్), నాలుగో బహుమతి శ్రీలత (గ్యాస్ స్టవ్), ఐదవ బహుమతి ఉషారాణి (మిక్సీ), ఆరో బహుమతి శీలం శిరీష (మిక్సీ), ఏడవ బహుమతి పి జ్యోతి (రైస్ కుక్కర్), స్పెషల్ ప్రైజు లు సిరం శెట్టి నాగమణి, నోముల స్వప్న లింగనబోయిన సుధాలకు ప్రెషర్ కుక్కర్లు దక్కించుకున్నారు. పోటీలో పాల్గొన్న వందమందికి పైగా మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందరికీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, కౌన్సిలర్లు కారంగుల విజయ వెంకటేశ్వర్లు, కుంట ఉపేంద్ర సైదులు, జక్కుల వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ శ్రీను, వల్లపు దాస్ కృష్ణ గౌడ్, సైదా మేస్త్రి అబ్దుల్ రజాక్ బాబా, ఆవుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దగ్గుపాటి బాబురావు ,రెడపంగు రాము, కస్తాల సైదులు, కస్తాల రవీందర్, పగిడి నాగేంద్రబాబు,ముగ్గుల పోటీ నిర్వాహక కమిటీ సభ్యులు దగ్గుబాటి రమేష్ ,పిల్లి శివ, పట్టేటి శ్రీకాంత్, గొట్టేముక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాఘవేంద్ర క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో సర్కార్ శివ వెబ్ సిరీస్ షూటింగ్

కోదాడ రూరల్ న్యూస్ జనవరి 15( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రం వారు శ్రీ రాఘవేంద్ర క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో ఎన్నో షార్ట్ ఫిలిం వెబ్ సిరీస్ లు యువతకు ప్రజలకు అందిస్తూ రిలీజ్ చేస్తూ, అవార్డులు పొందుతూ, దానిలో భాగంగా సర్కార్ శివ వెబ్ సిరీస్ కొంతకాలంగా ఆహ్లాదకరమైన వివిధ ప్రాంతాల్లో షూటింగు జరుపుతూ, ఈ సందర్భంగా నూతన సంవత్సరం మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్కార్ శివ వెబ్ సిరీస్ షూటింగ్ చీరాల ఓడ రేవులో షిప్ యార్డ్ లో విరోచిత పోరాట సన్నివేశాన్ని చిత్రీకరించారు. మరియు మిడిల్ ఆఫ్ ది సిలో సేజింగ్ సన్నివేశాన్ని మా అద్భుతంగా చిత్రీకరించారు. ఈ సందర్భంగా సర్కార్ శివ సినిమా యూనిట్ చీరాల ఓడరేవులో సందడి చేసింది. ఈ సర్కార్ శివ వెబ్ సిరీస్ ప్రొడ్యూసర్



బుడిగం నరేష్ కుమార్( నాని), డైరెక్టర్ కాసాని శివ మాట్లాడుతూ ఇంకా వివిధ ప్రాంతాలలో మరియు కోదాడ నుండి మరిన్ని అద్భుతమైన చిత్రాలను నిర్మించే యోచన



ఉన్నట్లు వారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడారు. ఈ సర్కార్ శివ వెబ్ సిరీస్ షూటింగ్లో నటీనటులు వారి యూనిట్ మిత్రబృందం అనేకమంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గులు నిదర్శనం

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 15 నిజం చెపుతాంతెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గులు నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు తిరుమల ప్రగడ అనురాధ అన్నారుబుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ,ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు, కాలనీలోని యువత, మహిళలు ఐకమత్యంతో ముగ్గులు వేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్




వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కలకోట్ల మల్లేష్. బొంకూరు జలంధర్, సురేష్, నరేష్ ,బొంకూరి రమేష్, బొంకూరి సుమన్ ,బొంకూరి రంజిత్, తదితర నాయకులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా కొత్తా లక్ష్మణ్ ఎంపిక..

నేరేడుచర్ల జనవరి,15 ( నిజం చెపుతాం న్యూస్): వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా లక్ష్మణ్ నియామకమైనారు.ఈ మేరకు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి బుధవారం నియామక పత్రం అందజేశారు. లక్ష్మణ్ 2023 నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులుగా విశేష రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, జిల్లా అవార్డులు అందుకున్నారు. అలాగే 2024లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా పనిచేసి జోన్ లోని వాసవి వనితా క్లబ్ లు విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేశారు. సేవా కార్యక్రమాలపై ఆయనకున్న చిత్తశుద్ధిని పరిగణలోకి తీసుకొని 2025 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నియామకమైనారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకం ఉంచి డిస్ట్రిక్ట్ గవర్నర్ గా నియమించిన జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్ నియామకం నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్ , ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.



## వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్ నగర్ జనవరి 15 నిజం చెపుతాం న్యూస్వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో బుధవారం పవళింపు సేవతో ఉత్సవాలు ముగిసాయి. బుధవారం ప్రాతః కాలంలో గోదాదేవి రంగనాథ స్వామి వివాహా నంతరం పట్టణ పురవీధుల్లో పల్లకిలో వేంచేసి ఊరేగారు. సాయంత్రం అద్దాల మండపాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవారికి వేదోక్తంగా పూజలు అర్చకులు నిర్వహించారు. అన్నమయ్య భజన మండలి కళాకారులు పాడిన భజన కీర్తనలు భక్తులను పారవశ్యంగా సాగాయి. రామ నామం,రామనామం వినరా ఓ నరుడా కీర్తనతో దేవాలయం మార్మోగింది. లాలి పాటలతో జోల పాటలు పాటలతో కార్యక్రమం అత్యంత రసరమ్యంగా సాగింది. చివరిగా మహిళలు పాడిన గంధము పూయరుగా పాట భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో దేవాలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు రాఘవాచార్యులు, మురళీకృష్ణమా చార్యులు, నరసింహా చార్యులు, భాస్కరా చార్యులు, భక్తులు కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, కే వీ ఎన్ మూర్తి,అశోక్, బెల్లంకొండ సైదులు గౌడ్, నందయ్య, కాంతయ్య, వెన్న పద్మ, వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, మొదలగు వారు పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాలకు సహకరించిన దాతలకు, విలేకరులకు ఈవో ధన్యవాదాలు తెలిపారు.

## మల్లన్న నగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు కార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణం రెండో వార్డు మల్లన్న నగర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, రెండో వార్డ్ ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ దక్షిణ మధ్య రైల్వే నెంబర్ ఎరగని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఎస్సై ముత్తయ్య హాజరై సంక్రాంతి పండుగ విశిష్టాన్ని ప్రజలకు తెలియజేసి ముగ్గుల పోటీల్లో విజేతలైన పదిమందికి పట్టు చీరలు అందజేయడం జరిగింది కోడిమల్లయ్య పేరు మీద దాతగా మొదటి పదిమంది విజేతలకు పట్టు చీరలు ముగ్గుల పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ బహుమతులు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంబయ రెండో వార్డ్ యూత్ సభ్యులు కొత్తూరి కాంతి కుమార్, గొల్లగోపు గురుమూర్తి పిల్లి రవి కంప గోపి జక్కుల జయరాం కోడి మణికంఠ విజయ్ ఉత్తం సార్ సోషల్ మీడియా టీం తదితరులు పాల్గొన్నారు

## నేడు జైపాల్ రెడ్డి జయంతి

**- రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్..**



మాడ్గుల జనవరి 15 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని జయప్రకాష్ నగర్ కాలనీలోని కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఆయన కాంస్య విగ్రహం వద్ద నేడు నిర్వహించే 83వ జయంతి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,జైపాల్ రెడ్డి అభిమానులు,పార్టీలకు అతీతంగా తరలివచ్చి జయప్రదం చేయాలని మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తెలిపారు.

## నల్ల చెరువులో క్రికెట్ విజేతలకు నగదు బహుకరణ



**- కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్..**

మాడ్గుల జనవరి 15 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ గా విజయం సాధించిన జట్లకు గ్రామ నాయకులు సమకూర్చిన కప్పును గెలుపొందిన విజేతలకు అందజేసినట్లు క్రీడాకారులు తెలిపారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ మాట్లాడుతు గ్రామాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మొదటి జట్టు కెప్టెన్ చిత్తరంజన్ టీముకు 2559,కట్ట అనిల్ టీముకు 2559 రూపాయల నగదు బహుమతులను ప్రధానోత్సవం చేసినట్టు కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి,హరీష్ రెడ్డి,కట్ట ఈశ్వర్,క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నట్టు వారు తెలిపారు.

# గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**- అడ్డుకుంటాం: స్థానిక కాంగ్రెస్ నాయకులు హెచ్చరిక...**
**- కాంగ్రెస్ పార్టీలో 45 ఏండ్లు సేవ చేశా: పరమానందం...**
**- గుడి చైర్మన్ అడిగిన ఇవ్వలేదు, టిఆర్ఎస్ కార్యకర్తకు ఇచ్చారు...**
**- పదవులు ఇవ్వకుంటే కిరోసిన్ పోసుకొని చస్తాం: మహిళా నాయకురాలు శోభా పాండే...**





గండిపేట్, జనవరి 15 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ మార్కెట్ జీవోను తుంగలో తొక్కి, స్థానికులకు కాకుండా రంగారెడ్డి జిల్లా వాసులకు కమిటీలో చోటు కల్పించారని, శు క్రవారం జరిగే గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ ప్రమాణస్వీకారోత్సవాన్ని అడ్డుకుంటామని స్థానిక నాయకులు హెచ్చరించారు. బుధవారం మధ్యాహ్నం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ వద్ద కార్వాన్, నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పి శ్రీనివాస్ రావు శ్రీనివాసరావు, దుర్గాప్రసాదులు మాట్లాడుతూ గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కమిటీలో స్థానిక ఏడు మండలాలకు చెందిన వారిని చోటు కల్పించాలని జీవోలో ప్రత్యేకంగా ఉందని తెలిపారు. జీవో కు విరుద్ధంగా మొత్తం రంగారెడ్డి జిల్లా వాసులకి చోటు కల్పించడం ఎంతవరకు న్యాయమని వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్నానని తమకు కూడా ఇలాంటి పదవి ఇవ్వలేదని పరమానందం ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా నాయకురాలు శోభా పాండే మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశానని గుర్తు చేశారు. అయితే గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయం చైర్మన్ కోసం అడిగితే, ఓ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పితే, బిఆర్ఎస్ కార్యకర్తకు ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీలో ఇదెక్కడి న్యాయమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో చోటు కల్పించలేదని, తమ పరిస్థితి ఏమిటని వారు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కష్టపడిన వారికి పదవులు ఇవ్వకుండా, బిఆర్ఎస్ నుండి వచ్చిన కార్యకర్తలకు పోస్టులు ఇవ్వడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పదవులు ఇవ్వకుంటే చివరికి కిరోసిన్ పోసుకొని చస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వెంటనే స్థానికులకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు చోటు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో చంటిబాబు, శంకర్, చంద్రశేఖర్, సంతోష్ గౌడ్, ఎన్. మాధవి, గణేష్, వివేక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ షెడ్ శంకుస్థాపన లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి15( నిజం చెబుతాం)శ్రీ మహంకాళి రామ మందిర్ హబ్సిగూడ కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 లో ని దేవాలయం లో నూతనంగా ఎన్నికయిన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షెడ్ శంకుస్థాపనకు ముఖ్యఅతిథి గా విచ్చేసి శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిఈ కార్యక్రమం లో శ్రీ మహంకాళి శ్రీ రామ మందిర్ ఛైర్మెన్ బాబు రావు దేవాలయ ధర్మకర్తలు విపిన్ అగర్వాల్ రమాకాంత్ రెడ్డి,,రఘు,అమరవాణి ధర్మ రాజు ,రాఘవేంద్ర ప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి పేట మురళి ముదిరాజ్ ,కంది శ్రవణ్ రెడ్డి ,ధర్మ నాయక్ ,శ్రీధర్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,జావేద్ ,నర్సింగ్ రావు ,శంకర్ ,సాయి ,శ్రవణ్ వెంకటేష్ ,రాఘవేందర్ ,కుమార్ ,రామకృష్ణ ,విజయ్ భాస్కర్ పాల్గొన్నారు

## బీజేపీ మండల నూతన అధ్యక్షులుగా.. నూపా రమేష్



చర్ల జనవరి 15 (నిజం న్యూస్ ) చర్ల మండలం బీజేపీ నూతన అధ్యక్షులు గా నూపా రమేష్ ను బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నూపా రమేష్ మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యత ను. పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీ ని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తూ నా కార్యవర్గం ని బలపర్చి ముందుకు తీసుకు వెళ్తానని. పార్టీ బలోపేతానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు నాకు పార్టీ బాత్యతలు అప్పగించిన జిల్లా. రాష్ట్ర నాయకులకు సహాయ సహకారాలు అందించిన కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశారు

## అటు బట్టల దుకాణాలు...ఇటు నాన్ వెజ్ షాపులు..

**- పండగ పూట దుకాణాలకు పోటెత్తిన జనం..**



చర్ల జనవరి 15 (నిజం న్యూస్ ) పండుగ పూట ప్రజలు దుకాణాలకు పోటెత్తారు..బట్టల దుకాణాలు చికెన్ షాపులు జనంతో నిండిపోయాయి....బట్టల దుకాణాలు,నాన్ వెజ్ దుకాణాలు స్థానికులతో కిక్కిరిసి పోయాయి.. అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి కావడంతో మూడు రోజుల పాటు చర్లలో ఎక్కడ చూసినా సందడి నెలకొందనే చెప్పాలి!13వ తేది భోగి,14 మకర సంక్రాంతి15 కనుమ కావడంతో సుదూర ప్రాంతాల నుండి ఉద్యోగులు. ఆడపడుచులు,కొత్త అల్లుళ్లతో సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి.భోగి పండుగ రోజు భోగి మంటలు. మకర సంక్రాంతి రోజు ఇండ్ల ముంగిళ్ళలో రంగురంగుల ముగ్గులతో. గొబ్బెమ్మలు. రకరకాల పిండి వంటకాలు వెల్లు వెత్తాయి. నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో సంక్రాంతి వేడుకలు జరిపారు..చివరి రోజైన కనుమ రోజు ఎక్కడ చూసినా నాన్ వెజ్ దుకాణాల వద్ద కొనుగోలుదారులు క్యూ కట్టారు దీంతో నాన్ వెజ్ సేల్స్ పెరిగాయి..

## తెలంగాణ రైతాంగానికి నరేంద్ర మోదీ ప్రభుత్వ సంక్రాంతి కానుక. పంజాల శ్రావణ్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 15 (నిజం చెబుతాం)ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రైతాంగం ఎదురుచూస్తున్న పసుపు బోర్డు తెలంగాణను వరించింది. నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డును నేడు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రివర్యులు పియుష్ గొయల్ వర్చువల్ గా ప్రారంభించారు.జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నిజామాబాద్ కు చెందిన పసుపు రైతు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి ని నియమిస్తూ కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసింది. పసుపు బోర్డు ఏర్పాటు కోసం నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి కృషి ఎనలేనిది. రైతులకు ఇచ్చిన హామీని పట్టుదలతో నెరవేర్చిన అర్వింద్ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు.ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి తెలంగాణ రైతులతో పాటు యావత్ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి ఎల్లవేళలా తోడుగా నిలుస్తున్నందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## హిందూ సనాతన ధర్మం సమున్నతంగా పునర్వైభవం వైపు సాగుతుండడం గొప్ప పరిణామం



**- బిజెపి మేడ్చల్ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 15 (నిజం చెబుతాం)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ ండలంలోని ఎదులాబాద్ గ్రామంలో 600 సంవత్సరాల ప్రాశస్త్యం కలిగిన శ్రీ గోధా రంగనాయక స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో భారతదేశంలో వందల వేల సంవత్సరాల చరిత్ర మహిమాన్విత ప్రాశస్త్యం కలిగిన ఆలయాలు సంస్కృతి పునరుజ్జీవనం కొనసాగుతూ పునర్వైభవం సంతరించుకోవడం శుభ పరిణామం అని,అదే విధంగా ఘట్కేసర్ పరిసర ప్రాంతాలలో గొప్ప చరిత్ర కలిగిన గోదా రంగనాయక స్వామి దేవాలయంలో గత రెండు మూడు సంవత్సరాల కాలంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజు వందలాది కుటుంబాలు వ్రతాలు నిర్వహిస్తూ విషయం శుభ పరిణామం అని ఇంతటి చరిత్ర కలిగిన దేవాలయంలో పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం నాకు పూర్వ జన్మ సుకృతం అని,ఆ దేవ దేవుడి అశీషులు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.....

## ఘనంగా మల్లయ్య ఉత్సవాలు...



**- భక్తులకు అన్నదానం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 15 (నిజం న్యూస్)నారాయణపేట జిల్లా కేంద్రంలోని 14వ వార్డు కుమ్మరీ వాడలో వెలసిన మల్లయ్య స్వామి ఆలయంలో భక్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి సందర్భంగా స్వామివారి పల్లకి సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామి వారి నీ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వార్డు కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి,బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,డాక్టర్ అర్చన కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకునీ సేవించారు.

# సంక్రాంతి పర్వదినం,తెలుగువారి ముంగిళ్ళలో ముగ్గులు, సూర్య గమనములో శుభయోగం

శుచిత్వం ఆచారం అలంకార ప్రియత్వం ఆరాధన విధానానికి సంకేతాలు రంగవల్లులు శుభ్రంగా ఉడ్చి కల్లాపులు చల్లి ముంగిళ్ళలో అలంకృతాలయ్యే తెలుగు నాట మంగిళ్లు తరతరాల వారసత్వ సంస్కృతులకు ప్రతిబింబాలు ముగ్గు లేదా రంగవల్లి ఇంటి వాకిలి ఇంటి లోపల అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయం తెలుగు సీమలో ప్రతి ఇంటి లోగిళ్ళలో ముక్కులు వేయడం అనాదిగా వస్తున్న సాంప్రదాయాలు ఇవి ముగ్గు పిండితో వేస్తారు ఇంటి ముందు పేడ నీటితో కల్లాపు జల్లి తడిగా ఉండగానే ఈ పిండితో ముగ్గులు సాధారణంగా స్త్రీలు వేస్తారు ముగ్గు అనగా తెల్లగా ఉండే ఒక రకమైన పిండి సాధారణంగా ముగ్గులు పెట్టేది మామూలు పిండితో తర్వాత బట్టల ద్వారా నత్త గుల్లలు ముగ్గురాళ్లతో ముగ్గులు తయారు చేయడంతో దానిని అధికంగా వాడుతున్నారు సంక్రాంతికి ముగ్గులను పిండితో వేయడం ప్రాచీన ఆచారం, ధనుర్మాస యుక్త సంక్రాంతి సంబంధిత పర్వదినాలలో వేసే ముగ్గులు పలువిధ ప్రత్యేకాలు చుక్కలు పెట్టి హద్దులు ఏర్పరిచి గీతలను సున్నితంగా కలపడంలో మెలికలు తిప్పడంలో కళా నైపుణ్యాలు ప్రదర్శితాలు అవుతాయి సర్వ సంపదలకు అధిష్టాన దేవతలైన అష్టలక్ష్మికి ఇంటి తలవాకిట పీఠం వేయబడుతుంది కనుమనాడు వాకిళ్లను మూసేసే ముగ్గు కూడా వేసి లక్ష్మీదేవిని బయటకు వెళ్ళనీయకుండా వాకిళ్లను మూసివేసే ముగ్గురుని పెడతారు నెంబర్లు హంసలు రామచిలుకలు గరుత్మంతులు మత్స్య కుర్మాది అవతారాలు అందానికి ప్రయోగ్యకత్వానికి తిప్పడంలో తెలియజేస్తాయి, స్వర్గ ద్వారాలు తెరిచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంచే ముగ్గు, గుమ్మడి పండు ముగ్గు, సూర్యరతాల ముగ్గు చుక్కల రథాల ముగ్గు ఉత్తరాయణంలో ప్రత్యక్ష దైవమైన సూర్య గమనాన్ని సూచించే ముగ్గులు ముగ్గులలో గణితశాస్త్ర సంబంధిత కోణాలు త్రిభుజాలు చతుర్భుజాలు త్రికోణాలు దీర్ఘ చతురస్రాలు అష్ట కోణాలు సమాంతర రేఖలు చోటు చేసుకుంటాయి రాళ్లు రప్పలు లేకుండా ముంగిట అలంకరింపబడిన నేల మేఘాలు లేని గగనతలం అందరి చుక్కలు రాత్రివేళల కానవచ్చే నక్షత్రాలు చుక్కల చుట్టూ తిరుగుతూ గళ్ళల్లో చుక్కలను 10లపరిచే ముగ్గురు ఆకాశంలో కనిపించే మార్పులకు సంకేతాలు ముగ్గు మధ్యలో చుక్క అనాదిగా సూర్యకేంద్రక సిద్ధాంతానికి ఆధార భూతమైన సూర్య స్థానానికి సంకేతం, గీతలు చిత్తశక్తికి చుక్కలు గతి శక్తికి సంకేతాలని ముగ్గులు శ్రీ చక్ర సమర్పణ సంకేతాలని తత్వవేత్తల భావన వెళ్ళు ధనుర్ రాశికి ప్రతీక అయినట్టు మేక ఎద్దు శివము, పీత చేప లాంటివి నవగ్రహాలకు గుర్తులుగా ముగ్గులు వేస్తారు భూమికి ఉన్న దక్షిణ దిక్కులో దక్షిణ దృవం ఉంటుంది దాని నుండి వచ్చే అయస్కాంత శక్తులనే విశేషాలు రాక్షసులు చెప్పేవారు, పాములు కూడా దక్షిణ దశనే ఎక్కువగా సంచరిస్తుంటాయి అవి ఇళ్లల్లోకి ప్రవేశించని యకుండా వాకిలి ముందు ముగ్గులు వేయడం అత్యంత ప్రాచీన కాలం నుండి ఉంది, ఇంటి ముందు ఉన్న పిండి తిని ఇళ్లలోకి రాకూడదని భావన ఇందులో ఎనిమిది ఉంది మూడు రోజులు బందు ఘన సమీతులై ఆనంద ఉత్సవాలు పంచుకున్న అనంతరం పండుగను సాగనంపేందుకే రథం ముగ్గు వేస్తారు అందరూ ఒకరికొకరు తోడుగా కలిసిమెలిసి సహజీవనం గడపాలనేదే ఒక ఇంటి రథం తాడును పక్క ఇంటి రథం ముగ్గుతో కలిపి రథం వెనుక ఉన్న భావం, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే కాలమే మకర సంక్రమణం, మకర మనం నుండి ఉత్తరమైన పుణ్యకాలం ప్రారంభమవుతుంది ఆ తర్వాత కొంప మీద మేష వృషభ మిధున రాశులలో కొనసాగినంత కాలం ఉత్తరాయణం శారీరక పరిశ్రమకు పూజలకు సాధనలకు కృషి అరుదైన అవశ్యకత ఉన్న కాలం ఉత్తరాయణం కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గర నుండి మొదలై ఆ తర్వాత సింహ కన్య తుల వృశ్చికం ధనురాశు లతో కొనసాగినంత కాలం దక్షిణ యానం మానసికమైన అర్చనకు ధ్యానానికి యోగానికి దీక్షలకు బ్రహ్మచర్యానికి నియమనిష్ఠలకు అనుబోయిన ఆవశ్యకత ఉన్న కాలం దక్షిణ్యానం 12 నెలలు కాలంలో ఆరు నెలలు దక్షిణాన దేవతలకు ఒక రాత్రి ఆరు నెలల ఉత్తరాయణం దేవతలకు ఒక పగలు కనుక దేవతలు మేలుకొనే కాలం ఉత్తరాన పుణ్యకాలం కనుకనే ఉత్తరాయణం వరకు ఎదురుచూసి ఉత్తరాయనము ప్రవేశించిన తర్వాత తనువులు చాలించాడు మహానుభావుడు సంక్రాంతి లేదా సంక్రమణం అంటే చేరుట అని అర్థం మేషరాశి మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాసి నుండి తర్వాత రాశిలోనికి ప్రవేశించడ మే సంక్రాంతి సూర్యుని చలనంతో గొట్టాలు నాలుగు శంకరమనాలు వీటిలో మకర సంక్రాంతి పండుగగా వ్యవహరిస్తారు మార్గశిరం పూర్తిగా గానే ఉత్తరాన మొదలవుతుంది, సంక్రాంతి పండుగలో భోగి పండగ మొదటిది, దీనిని సాధారణంగా జనవరి 14న జరుపుతారు ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు దేనిని సంవత్సరంలో ఆ కాలంలో ఉండే చలి వారం ద్రోలడానికి కాక ఇంకో సందర్భం గా కూడా జరుపుకుంటారు ఇంట్లో ఉండే పాత చీపుర్లు తట్టలు విరిగిపోయిన బల్లలు వగారాలను వదిలేసి కొత్త వాటితో నిత్య నూతన జీవితం ఆరంభించడానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు సాయంత్రం పూట చాలా ఇళ్లల్లో స్త్రీలు చిన్నపిల్లలు బొమ్మలకు ఏర్పాటు చేస్తారు దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాలుగా వచ్చి ఆనందిస్తారు, ఇంకొంతమంది భోగి పళ్ళ పేరంటం ఏర్పాటు చేస్తారు ఇక్కడ పేరంటాలు బంధువులు సమావేశమై రేగు పళ్ళు శనగలు పూలు చెరుకు గడలు కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు ఈ పేరంటానికి వచ్చిన వారికి తాంబూలాలతో పాటు పట్టుబట్టలు పసుపు కుంకుమలు పెట్టడం మానవాహితీ, రెండవ రోజున సంక్రాంతి రోజున పాలు పొంగించి దానిలో మిఠాయిలు తయారు చేస్తారు దాదాపుగా అందరి ఇళ్లలో అరిసెలు బొబ్బట్లు జంతికలు చెక్కనాలు పాలతాలుకలు సేమియా పాయసం పరమాన్నం పులిహోర గారెలు మొదలైన వంటకాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు, సంక్రాంతి రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు ప్రతి సంక్రమణానికి పిత్రు తర్పణాలు ఇవ్వాలి కానీ మిగిలిన 11 సంక్రమణాలు ఇవ్వకపోయినా ఈ మకర సంక్రాంతికి మాత్రం తప్పకుండా పితలు తరఫునాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో మనం చూసే ఇంకో సుందర దృశ్యం గంగిరెద్దులు ఆడించే గంగిరెద్దులవారు చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికి తిప్పుతూ డోలు సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే ముత్యాలు చూడడానికే చాలా రమనీయంగా ఉంటాయి ఈ గంగిరెద్దులు మనం ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్టు తనను ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్టు మోకాళ్ళ మీద బంగారం నేర్పిస్తారు అయ్యగారికి దండం పెట్టు అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తారు కొత్త ధాన్యం వచ్చిన సంతోషంతో మనం వారికి దాన్యం ఇస్తాం హరిలోరంగ హరి అంటూ దాక తిరుమల తో కంచ గజ్జలు గళ్ళు గళ్ళు మనగా చంద్రులు తొక్కుతూ చేతుల్లో చిరుతల కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర



కదలకుండా హరిదాసు ప్రత్యక్షమైతాడు, కనుమ పండుగ మూడవ రోజు అయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడు వాదోడుగా ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలపడానికి జరుపుతారు కొన్ని ప్రాంతాలలో కోడిపందాలు కూడా నిర్వహిస్తారు అయితే ఈ పందాలు జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది, వనభోజనాలు కూడా కనుమ రోజున నిర్వహిస్తారు కనుమనాడు మెనూ తినాలనేది సామెత దీనికి అనుగుణంగా ఆ రోజున గారెలు అవ్వడాలు చేసుకోవడం ఆనవాయితీ మరునాటిని ముక్కనుమ అంటారు దీనికి బొమ్మల పండుగ అని పేరు దక్షిణ భారతదేశంలోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులు శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు ఉత్తర భారత దేశంలో మాత్రం ఈ పండుగలోని రెండవ రోజైన మకర సంక్రాంతి లేదా లోరిని మాత్రమే జరుపుకుంటారు, కనుమ రోజున మాంసాహారాన్ని తినడం ఆంధ్ర దేశాల ఆనవాయితీగా వస్తుంది, మాంసాహారులు కాని వారు గారెలతో మెరుపులతో మాంసపుత్రులు ఎక్కువగా ఉంటాయి కనుక దానిని శాఖాహార మాంసంగా పరిగణించగా సంతృప్తిపడతారు అలాగే కనుమ రోజున ప్రయాణాలు చేయకపోవడం కూడా సాంప్రదాయం గొబ్బెమ్మలను పెద్ద వయసు స్త్రీలు ముగ్గులు పెడుతుంటే చిన్న వయసు ఆడపిల్లలు చేసి పెట్టే గొబ్బెమ్మలు కృష్ణుడికి గోపికలకు సంకేతం ముద్దల మీద కనిపించే రంగుల పూలరేకులు పసుపు కుంకుమలు ఈ గోపికలందరు భర్తలు జీవించి పుణ్యస్యులకు సంకేతం ఈ గోపిక స్త్రీల రూపాయలకు సంకేతన్నే గొబ్బెమ్మలు మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం సంక్రాంతి రోజున వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి కలవాలని ప్రార్థిస్తూ ఉంటాడు. దీని నుంచి గొబ్బెమ్మ అంటారు గొబ్బెమ్మలు పొద్దున పూట ముగ్గులో ఉంచి దానిపై గుమ్మడి పూలతో అలంకారం చేస్తే చాలా అందంగా ఉంటుంది, భోగి మంటలలో భోగిమల్లు ఈడ్చుకుని వస్తున్న దృశ్యం మూడు రోజులపాటు సాగే సంక్రాంతి పండగలో మొదటి రోజున నాలుగు మార్గాలు కూడా వేయబడే పెద్దమంట అప్పటినుండి ఇంతకంటే మరింత వేడితో ఉత్తరాయణం సూర్యుడు రాబోతున్నాడు అనే సంకేతం దక్షిణ్యానంలో ఉండే నిద్ర బద్ధకంతో సహా దండం చేయాలనేదే సంకేతంతో చీకటితోనే భోగి మంట వేస్తారు ఇంట్లో ఉండే పాత కలప సామానులు వస్తువులు ఎండు కొమ్మ లాంటివి భోగిమంటల్లో వేసి తగలబెడతా వీటన్నింటిని దారిద్ర చిన్నారుగా భావించి తగలబెట్టి ఉంటారు వేసవిలో వీటికి తగలబడే వాటిని గుర్తించాలని మనతో సంకేతం కూడా ఇందులో దాగి ఉంది, భోగి పండ్లు అంటే రేగి పండ్లు ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన పండుగ సూర్యుడు రూపం రంగు పేరు కలిగిన రేగు పనులతో నాన్నలను కలిపి పిల్లల తలపై పోస్తారు సూర్య భగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలని సంకేతంతో భోగి పండ్లు పోస్తారు గొబ్బిళ్ళలో ఇంటి ముందున్న భాగాన్ని అలంకరించి హరిణి కీర్తించే భక్తులకు సాక్షాత్త శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం ఆయన తలమీద మంచి గుమ్మడికాయ ఆకారంలో గల పాత్ర గుండ్రంగా ఉండే భూమికి సంకేతం దాన్ని తల మీద పెట్టుకొని ఉండడం శ్రీహరి అయిన తానే భూమిని ఉద్ధరిస్తున్నారని చెప్పే దానికి సంకేతం హరినామ కీర్తన చేస్తూ రావడం కేవలం హరినామ సంకీర్తనలు ఇచ్చేవాడిని తనకు తమపర బేధాలు లేవని అందుకే ఇంటికి తిరుగుతూ వస్తాడని సంకేతం, ముందు వెనకాల చెరువు ప్రమతులతో ఎత్తైన శివలింగ కృతని గుర్తు చేస్తూ శివునితో సహా తను సంక్రాంతి సంబరాలకు హాజరయ్యానని చెప్పే సంకేతం గంగిరెద్దు ఆవు లేదా ఎద్దు ఇంటి ముందు ముగ్గులు నిలిచిందంటే ఆ నేల ధర్మబద్ధమైనదని అర్థం జోగోప గోరుపా దరామిఓర్విమ్ అనగా ఆ నేల ఆవుకి సంకేత మానడం ఆ నేల నుండి వచ్చిన పంటకు సంకేతం నిలిచిన వృషభం మీరు చేసే దానవంతా ధర్మబద్ధమైన అంటూ దానిని మేము ఆమోదిస్తున్నామని ఇంటింటికి తిరుగుతుంటారు సంక్రాంతి పండుగ పిల్లలందరికీ చాలా ప్రత్యేకమైన పండుగ ఇది ఎందువలన అనగా పిల్లలు ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గాలిపటాలతోనే గడుపుతారు హైదరాబాదులో తెల్లవాళ్లు పతంగుల హవాలే మూడు రోజుల్లో ముచ్చటగా జరుపుకునే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**సేకరణ :ఆనంద అనుదీప్**
**జర్నలిస్ట్: హైదరాబాద్**

## నాచారం మోడరన్ బేకరీ దగ్గర రహదారి భద్రతపై అవగాహన సదస్సు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 15 (నిజం చెబుతాం) నాచారం పరిధిలోని మోడ్రన్ బేకరీ దగ్గర ఉప్పల్ ట్రాఫిక్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది మోడ్రన్ ఉద్యోగులకు రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇట్లు సీటు బెల్టులు రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఓవర్ లోడ్ ఓవర్ స్పీడ్ రోడ్డు భద్రత విషయాలను పాటించాలని ఉప్పల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిబ్బందితోపాటు మోడ్రన్ బేకరీ ఎంప్లాయిస్ పాల్గొన్నారు

## ఉప్పల్ నుండి వరంగల్ రహదారిలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 15 ( నిజం చెబుతాం)జాతీయ రహదారి ఉప్పల్ నుంచి వరంగల్ రహదారిపై ఉప్పల్ ఆర్టీవో సిబ్బంది జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది పాల్గొని రోడ్డుపై భద్రత విషయాలను పాటించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ స్వీట్ బెల్టులు రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఓవర్ స్పీడ్ పై కల్పించారు,

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం...

**- ఎస్పీ. యోగేష్ గౌతమ్.**


నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 15 ( నిజం న్యూస్)మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వా లన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట




ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ తెలిపారు.

## ఏసీబీ కి చిక్కిన సబ్ రిజిస్టర్....

జనవరి. 15 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలాన్ని మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణుగా తెలిసింది. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలను



కాసేపట్లో మీడియా ఎదుట వెల్లడించనున్నట్లు ఏసీబీ అధికారుల ద్వారా తెలిసింది. అయితే మెట్పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ అధికారుల దాడులతో జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ దాడుల అంశం చర్చనీయాంశంగా మారింది.

## ఎస్ఎస్కె సమాజం వారి ముగ్గుల పోటీలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 15 ( నిజం న్యూస్) నారాయణపేట ఎస్ ఎస్ కె సమాజం వారు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు ఇట్టి పోటీలో అనేక మంది విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమ నాకు ముఖ్య అతిథులుగా నారాయణ కాంజీ, ఎస్ ఎస్ కె హైదరాబాద్ సమాజ అతిథిగా నందు నమాజీ పాల్గొని మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సుష్మా మంద్రే, ద్వితీయ బహుమతి బిందూ కంజీ, తృతీయ బహుమతి వన్మాయి.గెలుపొందారు .



## ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు, సందర్శకుల సందడి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 15 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సందర్శకులు అధిక సంఖ్యా లో పాల్గొని సందడి చేసారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల, జంగమదేవరులు, ఎరుకల సాని , జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి. బుధవారం రమణి సిద్ధి ఆధ్వర్యం లో కిరణ్మయి బోనాలు బాలాజీ శిష్య బృందం కొలువైతివారంగా సాయి, దశావతారం, కులుకగా నడవరో మొదలైన అంశాలను సమైక్య, దుర్గ, నారాయణి, సాయి ప్రశంస, మైథిలి శరణ్య, స్వప్న , శ్రీనిజ, ఆర్వీ, శాన్వి, శ్రేయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు సుధామాల ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.